# “చలో చలో.. ఫిబ్రవరి 12 కార్మిక హక్కుల రక్షణ కోసం కదలి రండి!”

**నమస్తే భారత్:టేకులపల్లి,ఫిబ్రవరి 6**
కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను తుంగలో తొక్కాలి.
ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.
టేకులపల్లి జేఏసీ నాయకుల పిలుపు.
కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలపై పోరు బాట పట్టాలని,ఫిబ్రవరి 12న జరిగే ‘సమ్మె సైరన్’ సెగ ఢిల్లీ పాలకులకు తగిలేలా ఉధృతం చేయాలని టేకులపల్లి కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం టేకులపల్లిలో మూడు బిచ్చు అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో నాయకులు డి.ప్రసాద్,కడుదల వీరన్న,జరుపులా సుందర్ పాల్గొని మాట్లాడారు.
హక్కుల హరణే లక్ష్యంగా లేబర్ కోడ్‌లు:
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..కేంద్రం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మిక వర్గానికి పెను ప్రమాదంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఏళ్ల తరబడి పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ,కార్మికులను




బానిసలుగా మార్చేందుకు ఈ నల్ల చట్టాలను తెస్తున్నారని మండిపడ్డారు.సంఘటిత,అసంఘటిత రంగాల కార్మికులంతా ఏకమై ఈ నిరంకుశ విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.
అసెంబ్లీలో తీర్మానం చేయాలి:కేంద్రం తెచ్చిన రైతు వ్యతిరేక,కార్మిక వ్యతిరేక చట్టాలను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయబోమని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా తీర్మానం చేయాలని వారు డిమాండ్ చేశారు.కార్మికుల శ్రమను దోచుకునే 450 కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టీయూ ఏరియా అధ్యక్షులు బోడా మంచ,దేగటి క్రాంతి కుమార్,కానుగుల వెంకన్న, శోభన్,జంపన్న,నాను,కత్తుల ఎర్రయ్య,బింగి గోవర్ధన్,భాస్కర్ పాల్గొన్నారు.అలాగే తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి ఈసం మహేష్,మదార్ తదితరులు పాల్గొని సమ్మెకు సంఘీభావం ప్రకటించారు.

# ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి బుద్ధుల జంగయ్య

**నమస్తే భారత్ షాద్ నగర్ ఫిబ్రవరి 06:**
ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని బికెఎంయుజిల్లా ఉపాధ్యక్షులు సిపిఐ మండల కార్యదర్శి జిల్లెల్ల వెంకటేష్ ఆధ్వర్యంలో సమ్మెకు సంబంధించిన గోడ పత్రికను జిల్లేడు చౌదరిగూడ మండల కేంద్రంలో పంచాయతీ ఆఫీసు ముందల విడుదల చేశారుఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బుద్ధుల జంగయ్య మాట్లాడుతూ కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని విద్యుత్ సవరణ బిల్లు చట్టం 2005 మాత్మ గాంధీ జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి విబిజి రాంజిగా నామకరణం చేసి పథకానికి నిధుల కోత విధించిది ఎల్ఐసి లో 100% విదేశీ పెట్టుబడును అనుమతించడం లాంటి ప్రమాదకరమైన నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని నిరసిస్తూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా ఏఐటీయూసీ మిగతా జాతీయస్థాయి సంఘాలన్నీ ఏకతాటి పైకొచ్చి పిలుపునివ్వడం జరిగిందని అందులో భాగంగానే ఈరోజు ఈ గోడ పత్రికను విడుదల చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు దేశవ్యాప్తంగా 40 కోట్లకు పైగా అసంఘటిత కార్మికులు ఉన్నారని వారి కుటుంబాలకు చితికి పోయేలా కార్పొరేట్ కంపెనీలు బాగుపడేలా కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా ఈ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి4 లేబర్




కోడ్లను తీసుకువచ్చి బలవంతంగా అమలు పరచాలని చూస్తున్న నరేంద్ర మోది ప్రభుత్వమని ఆయన విమర్శించారు కనీస వేతనం 26000 ఇవ్వాలని ఉన్నా దాని అమలు పరచడం లేదు కార్మికులకు ఇప్పటికీ పిఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ లాంటి సౌకర్యాలు ఏవి కూడా లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక కర్షక రైతు వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు అన్ని రంగాల ప్రజలందరూ కూడా ఈ సమ్మెలో భాగస్వామ్యం అయి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జిల్లెల్ల వెంకటేష్ ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎం వీరేష్ ఎండి షబ్బీర్ నాయకులు పాపయ్య గోపాల్ రవినరసమ్మ జంగమ్మ బాలమ్మ జంగయ్య పాల్గొన్నారు.

# శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర చరిత్ర ఔనిత్యం పై రాజకీయం చేస్తున్న వారి పై జాతీయ ఎస్ టీ కమిషన్ కీ పిర్యాదు

**- శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర మేడారం ఆసియా ఖండం లోని అతిపెద్దగిరిజన జాతర**

**ములుగు జిల్లా(ప్రతినిధి)నమస్తే భారత్**
తెలంగాణ ప్రజల కుంభ మేళగా జరుగుతుంది తెలంగాణ కాక దేశంలో 18 రాష్ట్రాల ప్రజలు తో పాటు అంతర్జాతీయ స్థాయిలో భక్తులు దర్శనం చేసుకుంటారు వన జాతర మన జాతరగా ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ ప్రజలు అన్ని వర్గాలు భక్తులు మేడారంలో మొక్కులు చెల్లించుకుంటారు తెలంగాణ ప్రజలు శ్రీ సమ్మక్క సారలమ్మ దేవతలను ఇంటి వేల్పులుగా జాతరలో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు తెలంగాణ ప్రభుత్వం 200 కోట్లు రూపాయలు కేటాయించి శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర మరియు ఆలయం పునరుద్ధరణ కోరకు జిల్లా అధికార యంత్రాంగంతో ఆదివాసీ మేధావులతో పూజారులు సూచనలతో, భక్తుల మనోభావాల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు కొందరు అభివృద్ధి ఓర్వలేక రాజకీయ ప్రయోజనం కోరకు పత్రికలను పావులుగా పెట్టి శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర పై సంస్కృతిపై విష ప్రచారం చేయడం సరియిన పద్ధతి కాదు అన్నారు జాతర అభివృద్ధి కోరకు సలహాలు సూచనలు ఇవ్వాలి కానీ జాతర ఔన్నత్యాన్ని, భక్తుల ప్రజల మనోభావాలు వెతిరకంగా ప్రకటనలు చేయడం మంచి కాదు అన్నారు జిల్లా అధికార యంత్రాంగం ప్రతి అంశంలో అప్రమత్తంగా ఉంది అన్నారు శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర మేడారంపై తప్పుడు వార్తలు ప్రకటనల చేస్తున్న వారిపై జాతీయ ఎస్ టీ కమిషన్ కి పిర్యాదు చేస్తున్నట్లు శ్రీ సమ్మక్క సారలమ్మ ఉత్సవ కమిటీ డైరెక్టర్ మైపతి రచన రావు అన్నారు తెలంగాణ సంస్కృతి గిరిజన సంస్కృతి పరిరక్షణ మన అందరి బాధ్యత అన్నారు



# గ్రామీణ యువత క్రీడలలో రాణించాలి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**- అగిర్యాలలో ముగిసిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్**
**- మొదటి బహుమతి రూ 40,000 అందజేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**నమస్తే భారత్ షాద్ నగర్ ఫిబ్రవరి06:**గ్రామీణ యువత క్రీడలలో రాణించాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. కొన్ని రోజులుగా ఆగిరియాల గ్రామంలో జరుగుతున్న మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కి మొదటి బహుమతిగా రూ. 40000 ప్రకటించి, ఈరోజు ఫైనల్ మ్యాచ్ లో గెలుపొందిన టీం కి స్థానిక బీఆర్ఎస్ నాయకుల చేతులుమీదుగా



అందజేశారు. గ్రామీణ క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, స్థానిక మాజీ సర్పంచ్ భీమయ్య, నాయకులు అబ్దుల్ కలాం, లింగం గౌడ్, విక్రమ్ రెడ్డి, మహేష్ యాదవ్, శేఖర్, చెన్నమయ్య, జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన యూట్యూబ్చానల్ లోగో ఆవిష్కరణ కార్యక్రమం

**నమస్తే భారత్:-మహబూబాబాద్**




మహబూబాబాద్ లో జిల్లా కేంద్రంలో డిపిఆర్వో రాజేంద్రప్రసాద్.టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ ఈ.. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై నూతన యూట్యూబ్ చానల్ ను ప్రారంభించిన ప్రముఖ యూట్యూబర్ శ్రీకాంత్ కు ఆశీస్సులు అందజేసి శుభాకాంక్షలు.తెలిపారు.శరవేగంగా మారుతున్న కాలంతో పాటు మనము మారాలని, సామాజిక మాధ్యమాల వాడకం అధికంగా పెరిగిన ఈ..కాలంలో మంచి ఉపయోగకరమైన ఆలోచనతో, సమాజహితాన్ని దృష్టిలో ఉంచుకుని మన శ్రీకాంత్ ప్రారంభించిన సన్ మీడియా మహబాద్ అత్యంత ఘనణీయంగా పురోగతి సాధించాలని టియుడబ్ల్యూజే ఐజేయు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఈ.నూతన లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ మాల జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లాఅధ్యక్షుడు చందా శ్రీనివాస్,సీనియర్ జర్నలిస్ట్ లు బొడ్డు అశోక్, కారుపోతుల రమేష్,గొడుగు శ్రీనివాస్,చదల యాకాంతం,మొలకల నరేష్,దేవోజినాయక్,రాంమూర్తి, అంజి, ఇమాంపాషా, అంకుష్, మహేష్ ,తదితరులు పాల్గొన్నారు

# 24వ వార్డులో కాంగ్రేస్ విస్తృత ప్రచారం

**వార్డులో ప్రతి ఇల్లు తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం**
**ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలే గెలిపిస్తాయి**
**అగ్గనూరు విశ్వం వెంట కాంగ్రెస్ నాయకులు ఇంజమూరి గోపాల్, టాప్ సన్ వెంకటేష్, ఆర్.ఎన్. రాజు, రఘుమా రెడ్డి, జైహింద్ రెడ్డి, గంతల శివరాజ్ మరియు ఇతరులు**

**నమస్తే భారత్ షాద్ నగర్ ఫిబ్రవరి06 :**
నాయకుడే కార్యకర్త అయి కదిలిన వేళ, ఇతర కాంగ్రెస్ నాయకులు వెంట దండుగా రాగా, మాజీ సర్పంచ్ గా మాజీ మున్సిపల్ చైర్మన్ గా షాద్ నగర్ పట్టణాన్ని ఎంతో అభివృద్ధి పథంలో నిలిపి, ఎందరో బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందజేసి అందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచి, పిలిస్తే పలికే మనసున్న నాయకునిగా పేరుపొందిన మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం 24వ వార్డు మొత్తం కలియ తిరుగుతూ వార్డులోని ఓటర్లందరినీ పలకరిస్తూ, ప్రతి ఓటరు ఆశీర్వదిస్తున్న వేళ తన సతీమణి అగ్గనూరు విశాలను భారీ మెజారిటీతో గెలిపించాలని అందరికీ విన్నవిస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న అగ్గనూరు విశ్వంను వార్డులోని ఓటర్లందరూ సాదరంగా ఆహ్వానిస్తూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల,ఐఐ పట్టణంలో జరుపుతున్న అభివృద్ధి పట్ల, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి నాయకత్వం పట్ల సంపూర్ణ విశ్వాసం ప్రకటిస్తూ కాంగ్రెస్ పార్టీని గెలిపించే



విధానాలు, చేస్తున్న అభివృద్ధి, పట్టణంలో జరుగుతున్న పలు మార్పులు, బడుగు బలహీన వర్గాలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలకు ఉన్న ఆదరణ, తన కుటుంబం పట్ల ప్రజలకున్న విశ్వాసం గెలుపుకు దోహదం చేస్తాయని అగ్గనూరు విశ్వం అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రచార కార్యక్రమంలో 24 వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జ్ ఇంజమూరి గోపాల్ తో పాటు కాంగ్రెస్ నాయకులు టాప్ సన్ వెంకటేష్, ఆర్. ఎన్. రాజు, రఘమా రెడ్డి, జైహింద్ రెడ్డి, గంతల శివరాజ్ తో పాటు వార్డ్ లోని



దిశగా 24 వ వార్డు ఓటర్లందరూ తమ అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న పలువురు కాంగ్రెస్ నాయకులు, మరియు వార్డ్ సభ్యులు పాల్గొని వార్డ్ లో విస్తృత ప్రచారం నిర్వహించారు.

# డాక్టర్ గుర్రం దుర్గాప్రసాద్ కు ఘన సన్మానం

**-స్వాగతం పలికిన స్వంత గ్రామం**



**నమస్తే భారత్/ అశ్వాపురం, ఫిబ్రవరి 6** థాయిలాండ్ దేశం లో డాక్టరేట్ పిహెచ్డి పూర్తి చేసి అక్కడే ఉద్యోగం లో స్థిరపడి శుక్రవారం ఇండియాకు తిరిగి వచ్చి తన స్వగ్రామమైన చింతిరాల కాలనీకి విచ్చేసిన డాక్టర్ గుర్రం దుర్గాప్రసాద్ కు చింతిర్యాల కాలనీ వాసులు సన్నాయి మేళాలు శాలువాలతో పూల గుచ్చాలతో, భారీ బాణ సంచాలతో ఘనంగా స్వాగతం పలికి అభిమానం చూపారు. తమ ఊరు బిడ్డ విదేశాల్లో డాక్టర్ కావడం ఎంతో గర్వంగా ఉందంటూ సంతోషించారు. ఈ కార్యక్రమంలో రావులపల్లి నరసింహారావు, సారపాక ఐటిసి ఎంప్లాయ్ దెపంగి నరసింహారావు, గుర్రం తిరుపతిరావు, చినరాజు, రావులపల్లి రాము, దామర్ల రవి, గుర్రం సాయి, రావులపల్లి చిన్న వెంకటేష్, దామర్ల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

